నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

అమెరికాలో కొవిడ్‌తో వారానికి 350 మంది మృతి!

అగ్రరాజ్యంలో కరోనా విజృంభణ

మరణాలు పెరుగొచ్చని అంచనా

ఎన్‌బీ.1.8.1 వేరియంట్ కారణంగానే అధిక కేసులు ›7

హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్?

సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు ›6

కోల్‌కతా హైకోర్టుకు జస్టిస్ సుజయ్‌పాల్ బదిలీ

బుధవారం WEDNESDAY 28.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 353 ‖ వెల (Price) రూ.6.50

విదియ

బుధవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-46. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: విదియ రాత్రి 1-54 వరకు. నక్షత్రం: మృగశిర రాత్రి 12-29 వరకు. వర్జ్యం: ఉదయం 7-52 నుంచి ఉదయం 9-18 వరకు. రాహుకాలం: పగలు 12-13 నుంచి పగలు 1-51 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-47 నుంచి పగలు 12-39 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-32 నుంచి సాయంత్రం 5-59 వరకు. వాస్తు కర్తరీ త్యాగం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మిస్టర్ టెన్ పర్సెంట్!

కేబుల్ లేక అర్ధాంతరంగా ఆగిన కోట్ల రూపాయల పనులు

- ధర ప్రకారమే సరఫరా చేస్తామంటున్న కంపెనీలు
- అదనపు భారాన్ని భరించలేమంటున్న కాంట్రాక్టర్లు
- తేల్చలేక తల పట్టుకుంటున్న ఉన్నతాధికారులు
- ఎస్పీడీసీఎల్‌కు నెలకు రూ.కోట్ల ఆదాయానికి గండి
- ఎక్కడికక్కడే నిలిచిపోయిన సమ్మర్ యాక్షన్ పనులు
- ఫీడర్లపై అధిక భారం.. సరఫరాలో అవాంతరాలు



కమీషన్ ఇస్తేనే కొనుగోళ్లకు అనుమతి ఇస్తానని మెలిక

ఏడాదిగా ఎస్పీడీసీఎల్ స్టోర్‌లో 33కేవీ కేబుళ్ల కొరత

(రంగనాథ్ మిద్దెల)

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 26 (నమస్తే తెలంగాణ): టీజీఎస్పీడీసీఎల్‌కు 'మిస్టర్ 10%' గ్రహణం పట్టిందని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. 33 కేవీ కేబుల్ కొనుగోలుకు 'పెద్దలు' అనుమతి ఇవ్వకపోవడంతో పదుల కోట్ల విలువైన పనులు ఆగిపోయాయని చెప్తున్నారు. గతంలో సంస్థ స్టోర్‌లో ఇలాంటి పరిస్థితి ఎన్నడూలేదని, అవసరమైన మేర సామగ్రి అందుబాటులో ఉండేదన్నారు. కానీ ఏడాది కాలంగా స్టోర్‌లో 33 కేవీ కేబుల్ అందుబాటులో ఉండటం లేదని సమాచారం. కేబుల్ విలువలో పది శాతం ఆయనకు సమర్పిస్తే తప్ప గ్రీన్‌సిగ్నల్ రాదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ మొత్తాన్ని ఇచ్చేందుకు అటు సరఫరా ›6వ పేజీలో

జూబ్లీ బస్టాండ్‌లో ప్రస్తుతం 11కేవీ విద్యుత్తు లైన్ ఆధారంగా ఎలక్ట్రిక్ బస్సుల చార్జింగ్ స్టేషన్ నడుస్తున్నది. బస్సులు పెరిగిన నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు 33కేవీ విద్యుత్తు లైన్ కోసం టీజీఎస్పీడీసీఎల్‌కు దరఖాస్తు చేశారు. రూ.10 కోట్లు అవుతుందని అంచనా వేయగా, అధికారులు డిస్కంకు ఆ మొత్తాన్ని డిపాజిట్ చేశారు. దీంతో గన్‌రాక్ నుంచి జేబీఎస్ వరకు 33 కేవీ ఫీడర్ లైన్ వేసేందుకు డిస్కం అధికారులు ఏడాది కిందట కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు.

> 90 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. కేవలం 600 మీటర్ల కేబుల్ వేయాల్సి ఉన్నది. కానీ డిస్కం స్టోర్స్‌లో కేబుల్ లేక నాలుగు నెలలుగా పనులు నిలిచిపోయాయి. ఆర్టీసీ అధికారులు ఎన్నిసార్లు విద్యుత్ అధికారులను సంప్రదించినా ఫలితం ఉండటం లేదు. ఈ ఛార్జింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే కరంటు బిల్లుల రూపంలో డిస్కంకు నెలకు రూ.20 లక్షల ఆదాయం వస్తుందని అంచనా. కానీ.. కేబుల్ కొనుగోళ్లకు 'మిస్టర్ 10%' అనుమతి ఇవ్వడం లేదని ఎస్పీడీసీఎల్ వర్గాలు చెప్తున్నాయి. ఇది ఒక్క ఉదాహరణ మాత్రమే..

కేటీఆర్‌కు గ్రాండ్ వెల్‌కం

లండన్‌లో ఎన్ఆర్ఐల ఘన స్వాగతం

30న ఇండియా వీక్-2025లో ప్రసంగం

పీడీఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌కు ప్రారంభోత్సవం

జూన్ 1, 2వ తేదీల్లో అమెరికాలో తెలంగాణ ఆవిర్భావ, బీఆర్ఎస్ రజతోత్సవాలకు హాజరు

జూన్ 2న రాష్ట్ర మంతటా జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను ఎగరేయాలని శ్రేణులకు పిలుపు

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): అమెరికా, బ్రిటన్ పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం లండన్ చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావుకు అక్కడి ఎన్నారైలు ఘనస్వాగతం పలికారు. లండన్‌లో జరిగే ఇండియా వీక్- 2025తో పాటు అమెరికాలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవంలో పాల్గొనేందుకు మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరిన ›2వ పేజీలో

రూ.1,600 కోట్ల నుంచి 4 వేల కోట్లకు!

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల అంచనాలు భారీగా పెంపు

ఒక్కో క్యాంపస్ నిర్మాణానికి రూ.200 కోట్లు

- గతంలో రూ.80 కోట్లతో కడుతామన్న డిప్యూటీ సీఎం భట్టి
- రూ.125 కోట్లతో భవనానికి సీఎం రేవంత్ శంకుస్థాపన
- తాజాగా 20 భవనాలకు రూ.4వేల కోట్లతో అనుమతులు
- స్కూళ్ల నిర్మాణం వెనుక కుంభకోణం: మన్నె క్రిశాంక్

- ఒక్కో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.80-100 కోట్ల వరకు ఖర్చు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది — డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క (2024 జూలై 23న)
- 125-150 కోట్లతో కొండుర్గ్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నిర్మించి షాద్ నగర్ ప్రజలకు అందిస్తున్నాం — సీఎం రేవంత్ రెడ్డి (2024 అక్టోబర్ 11న)
- ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయిస్తూ పరిపాలన అనుమతులు - 2025 మే 27న జీవో విడుదల

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (వైఐఐఆర్ఎస్) అంచనాలు భారీగా పెరగడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా భవనాల నిర్మాణ అంచనా వ్యయాన్ని రెట్టింపు చేసిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో 20 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి విద్యాశాఖ బుధవారం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. మొత్తం రూ.4వేల కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపింది. అంటే.. ఒక్కో స్కూల్‌కు రూ.200 కోట్లు ఖర్చు చేయనున్నట్టు జీవోలో పేర్కొన్నది. అయితే.. గతంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పిన లెక్కలకు, ఇప్పుడు ఇచ్చిన జీవోకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో అనుమానాలు తలెత్తుతున్నాయి. నిరుడు ›2వ పేజీలో

• దంచికొట్టిన వాన

నైరుతి రుతుపవనాల ఆగమనం, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో దంచికొట్టాయి. పలుచోట్ల వాగులు పొంగిపొర్లాయి. చాలా గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. పిడుగుపాటుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గొల్లపల్లిలో గొర్రెల కాపరి మృతిచెందాడు. భారీ వర్షానికి మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలో కొట్టుకుపోయిన ఎర్రవాగు వంతెన తాత్కాలిక రోడ్డు. ›13

నికార్సైన మాదిగ నేతకే మినిస్ట్రీ ఇవ్వాలి

మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేల డిమాండ్

తెలంగాణ కాంగ్రెస్‌లో పుట్టిన మరో ముసలం

- హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రహస్య సమావేశం?
- ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతారావు, అడ్లూరి, సామేలు హాజరు
- ఇప్పుడున్న మంత్రిది మాదిగ ఉప కులమని ఆరోపణ
- మీనాక్షి నటరాజన్‌కు ఫోన్ ద్వారా సమాచారం
- ఢిల్లీకి వచ్చి స్వయంగా కలవాలని మీనాక్షి సూచన
- 4 రోజుల క్రితమే సీఎం, ఏఐసీసీ అధ్యక్షుడికి లేఖ

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): తెలంగాణ కాంగ్రెస్‌లో మరో ముసలం పుట్టినట్టు తెలుస్తున్నది. రహస్య సమావేశాలు పెట్టొద్దన్న అధిష్ఠానం ఆదేశాలను ధిక్కరిస్తూ.. మాదిగ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు గుర్తు తెలియని ప్రదేశంలో రహస్యంగా భేటీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. ఉపకులాలకు చెందినవారిని కాకుండా అసలైన మాదిగలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఈ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. ఈ మేరకు పార్టీ హైకమాండ్‌పై ఒత్తిడి తేవాలని ›6వ పేజీలో

ఐటీ రిటర్నుల గడువు పెంపు

సెప్టెంబర్ 15 వరకు పెంచిన సీబీడీటీ ›8

క్లాస్‌కు బంక్ కొడితే.. వీసా రద్దు

భవిష్యత్తులో వీసాలు పొందేందుకూ అనర్హులవుతారు

విదేశీ విద్యార్థులకు అమెరికా సర్కారు హెచ్చరిక ›7

ఆటో డ్రైవర్లపై ద్వేషమెందుకు?

- కాంగ్రెస్‌కు ఓట్లేసి గెలిపించినందుకా కక్ష!
- 7 లక్షల కుటుంబాలను రోడ్డున పడేసింది
- హామీలు అమలు చేయకుంటే ఆమరణ దీక్ష
- ఆటో కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి
- 1000 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- ఇందిరాపార్కు వద్ద తెలంగాణ ఆటో జేఏసీ ధర్నాలో యూనియన్ నాయకుల డిమాండ్

సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆటో జేఏసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తున్న ఆటో డ్రైవర్లు ›3

ఆటో డ్రైవర్ బలవన్మరణం

ఉచిత బస్సుతో ఆటోలు నడవక పెరిగిపోయిన అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో పురుగుల మందుతాగి మృతి ›3

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం

మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ ఇకలేరు

గుండెపోటుతో బీఆర్ఎస్ నేత మృతి

- వైరా నియోజకవర్గంలో విషాదఛాయలు
- మదన్‌లాల్ సేవలు చిరస్మరణీయం: కేసీఆర్
- కుమారుడికి ఫోన్‌లో బీఆర్ఎస్ అధినేత ఓదార్పు
- నివాళులర్పించిన కేటీఆర్, ఇతర ప్రముఖులు

ఖమ్మం, మే 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/హైదరాబాద్ మే 27 (నమస్తేతెలంగాణ): ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోతు మదన్‌లాల్ గుండెపోటుతో సోమవారం అర్ధరాత్రి కన్నుమూశారు. హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కొద్దిరోజుల క్రితం అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను తొలుత ఖమ్మంలోని దవాఖానలో చేర్పించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఏఐజీకి తరలించారు. చికిత్స పొందుతుండగానే సోమవారం అర్ధరాత్రి గుండెపోటుకు గురై మరణించారు. ఆయన స్వగ్రామమైన ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపూడిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మదన్‌లాల్ మరణంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం ఎంతగానో కలిచివేసిందని ›3వ పేజీలో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE — Venkobb CHICKEN — Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 72	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
	115	199
	Retail Live Bird kg	Skin Less kg
	137	226

Conditions Apply. Issued in the interest of consumers

'పోలవరం'పై దాగుడు మూతలు

ప్రధాని ప్రగతి సమావేశం ఎజెండా నుంచి మాయం!

కుట్రలను బట్టబయలు చేసిన 'నమస్తే తెలంగాణ'

- భూసేకరణ, ముంపుపై చర్చకు తొలుత నిర్ణయం
- పోలవరం పూర్తి చేస్తేనే జీబీ లింక్‌కు రూట్ క్లియర్
- తెలంగాణ జల హక్కులపై గళమెత్తిన బీఆర్ఎస్
- రాజకీయంగా నష్టపోతామని కేంద్రం బెంబేలు
- అందుకే ఎజెండా నుంచి 'పోలవరం' తొలగింపు
- ఇది వ్యూహాత్మకమంటున్న సాగునీటిరంగ నిపుణులు

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం దాగుడుమూతలు ఆడుతున్నది. గతంలో ఎన్నడూ లేనివిధంగా పోలవరం ప్రాజెక్టుపై బుధవారం ప్రత్యేకంగా ప్రగతి సమావేశం నిర్వహించాలని ప్రధాని మోదీ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ముంపు, భూసేకరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న తెలంగాణ సహా ఇతర రాష్ట్రాలతో చర్చించేందుకు సిద్ధమయ్యారు. అయితే.. తాజాగా ఎజెండా నుంచి పోలవరం ప్రాజెక్టును తొలగించారు. వాస్తవానికి పోలవరం ప్రాజెక్టుకు త్వరగా పూర్తి చేసి బనకచర్లకు, ఆపై కావేరి బేసిన్‌కు గోదావరి జలాలను మళ్లించాలని కుట్ర పన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీలో నిర్వహించిన ›2వ పేజీలో

ఎన్డీఎస్ఏ నివేదిక.. నాటకమే!

- ఎల్‌అండ్‌టీ సంస్థ లేఖతో సర్కారు డ్రామా బట్టబయలు ›2
- ఎలాంటి పరీక్షలు చేయకుండానే మేడిగడ్డపై నివేదిక ఎట్లిస్తరు?
- ఎన్డీఎస్ఏను నిలదీసిన ఎల్‌అండ్‌టీ
- అస్పష్టమైన వివరాలపై మండిపాటు
- నాణ్యతలో రాజీపడలేదని స్పష్టం
- టెస్టులపై స్పష్టతివ్వాలని డిమాండ్